RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 290 పేజీలు - 08 సోమవారం 14 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



వినాయక చవితి పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపు మంగళవారం సంచిక వెలువడదు. తిరిగి పునర్ దర్శనం బుధవారం

## పల్నాడు జిల్లాలో విషాదం .. పిడుగుపాటుకు నలుగురు మృతి




# ఐక్యంగా ఉంటేనే మీకు కోటా.. వాటా..

- సీఎంలంతా గల్లాపెట్టి రోశయ్యకే..
- ఇచ్చారు.. గాంధీజీ మీ వాడే: రేవంత్
- ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య
- భవన నిర్మాణానికి శంకుస్థాపన
- సీఎం మాటల్లోనే కరినత్వం..
- చేతల్లోనూ ఉంటే ఎంతో మంది జైలుకెళ్లేవారు: టీజీ వెంకటేశ్





**తొలి అక్షరం/హైదరాబాద్,13:** ఆర్యవైశ్యులం తా సమైక్యంగా ఉండాలని, పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదు ర్కోవ డానికి సిద్ధం కావాలని సీఎం రేవంత్ అన్నారు. సమయ స్ఫూర్తితో రాజకీయాల్లో కోటా, వాటా దక్కించుకోవాలని సూచిం చారు. అందరూ ఒక్కతాటిపై నడిస్తే వారిని గౌరవించనివారు ఉండరని పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, 'ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలు ఉంటారు. కానీ, వారు తమ పేదరికాన్ని కడుపులో దాచుకొని.. సమాజంలో గౌరవం, ఆత్మాభిమానంతో బతుకుతారు. సౌమ్యంగా ఉంటారు' అని అన్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలు ఏదైనా ఆస్తిని తనఖా పెట్టనిదే రుణం ఇవ్వవని, కానీ.. ఊరిలో ఉన్న ఏ పేదవాడు వచ్చినా తినడానికి అవసరమైన వస్తువులను ఆర్యవైశ్యులు ఉదారంగా ఇస్తారని తెలిపారు. మిగతా2లో...





## కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

- బ్రిక్స్ సభ్యదేశాలకు ప్రధాని మోడీ హెచ్చరిక
- నిబంధనలను పాటించడం కాదు.. మనమే రూపొందించాలని సూచన
- స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్ ఏర్పాటుకు ప్రతిపాదన

## చైనా మరో ఘనత

- అంతరిక్ష మౌలిక వసతుల్లో రెండో స్థానం
- టాప్-10లో భారత్‌కు చోటు




## పదవి అలంకారమే..ప్రజల కోసం పనిచేస్తా...

- బర్తరఫ్ చేసినందుకు కాదు.. అకారణంగా తొలగించినందుకే బాధ
- కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం..తూర్పులో మళ్ళీ నేనే గెలుస్తా
- ఎమ్మెల్సీ బస్వరాజ్ పై తీవ్ర వ్యాఖ్యలు
- కొండా మురళికి చైర్మెన్ పదవి వచ్చే అవకాశం : మాజీ మంత్రి కొండా సురేఖ
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం
- 24 డివిజన్‌లలో కార్పొరేటర్లను గెలిపించుకుంటాం : కొండా మురళీ



**తొలి అక్షరం/వరంగల్, సెప్టెంబరు 13 :** మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసినందుకు బాధ లేదని, అకారణంగా తొలగించినందుకే బాధగా ఉందని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ బస్టాండ్ సమీపంలోని ఎంకే నాయుడు హోటల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణు గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. కొండా సురేఖతో పాటు ఆమె భర్త మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ నవీన్ ఎప్పుడూ మిగతా2లో...

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్






## మెగా డీఎస్సీలో భారీ స్కామ్..

- కూటమి సర్కారుపై వైఎస్ జగన్ మళ్లీ ఫైర్

**తొలి అక్షరం/అమరావతి, సెప్టెంబరు 13:** టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కామ్ జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా..? అని ముఖ్యమంత్రి చంద్రబాబును మిగతా2లో...

## ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

- వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహా



**తొలి అక్షరం/హైదరాబాద్, 13 :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఆదివారం సనత్‌నగర్ టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీస్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్‌షాప్ ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొం దించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, మౌలిక వసతుల ను పరిశీలించారు. వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. రాష్ట్రంలో ఆధునిక వైద్యసేవల విస్తరణకు మిగతా2లో...

## పండుగ రోజే విచారణకు పిలుపు!

- కేటీఆర్ పీఏ, పీఆర్వోకు పోలీసుల నోటీసులు
- రేవంత్ సర్కార్ కక్షపూరిత ధోరణికి ఇదే నిదర్శనం




## 2029 కల్లా ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ అమలు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** వచ్చే లోక్‌సభ (2029) ఎన్నికల లోపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ (ఉమ్మడి పౌరస్మృతి)ని అమలుజేయబోతున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. బీజేపీ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లో యూసీసీని ప్రవేశపెడుతామని తెలిపారు. ఆదివారం మిగతా2లో...

# ఐక్యంగా ఉంటేనే మీకు కోటా.. వాటా..

(మొదటి పేజీ తరువాయి)

ఏ గ్రామమైనా, బస్తీ అయినా ప్రశాంతంగా ఉందన్నా, పేదవాడి ఆకలి తీరుతుందన్నా.. ఎలాంటి తనఖా లేకుండా ఆర్యవైశ్యులు అప్పులు ఇవ్వడం వల్లేనన్నారు. “పేదవాడి ఆకలి తీర్చడాన్ని మీరు బాధ్యతగా భావిస్తారు. పేదలతో మీకు ప్రత్యేక అనుబంధం ఉంటుంది. ఊరిలో అందరూ మీ వద్దకు వచ్చి సాధక బాధకాలు చెబుతారు. మీ సలహా కూడా అడుగుతారు. వ్యాపారంలో ఎన్ని ఒడిదొడుకులు, ఆటుపోట్లు ఎదురైనా ఎలా అధిగమించాలో ఆర్యవైశ్యులకు తెలుసు. నేనెప్పుడూ మీ శ్రేయోభిలాషినే” అని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు గల్లాపెట్టె పెత్తనం వారికే ఇచ్చారని చెప్పారు. తమ సొమ్ము కంటే జాగ్రత్తగా, పొదుపుగా వ్యవహరించడంతోపాటు.. ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టి అద్భుతంగా పదవులు నిర్వర్తించారని తెలిపారు. **ధనిక రాష్ట్రంలో రోశయ్య పాత్ర..** 2014 జూన్ 2న రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించిందంటే.. 16 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రోశయ్య ఆర్థిక మంత్రిగా ఉండడమూ ఒక కారణమని సీఎం రేవంత్ అన్నారు. సీఎంలు మారినా.. ఆర్థిక మంత్రిగా రోశయ్యను కొనసాగించడం చూస్తేనే ఆర్థిక వ్యవహారాల్లో ఆర్యవైశ్యులు ఎంత నిక్కచ్చిగా ఉంటారో తెలుస్తోందన్నారు. రోశయ్యను మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా చేసి కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని తెలిపారు. “2007లో నేను మొదటిసారి శాసనమండలికి వెళ్లినప్పుడు కొన్ని విషయాలపై దూకుడుగా మాట్లాడితే.. సభ ముగిసిన అనంతరం రోశయ్య పిలిపించుకొని ఆవేశం తగ్గించుకొని.. అనుభవం తోడు చేసుకొని మాట్లాడితే రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక రాజకీయాలు ఎలా చేయాలో అలవరుచుకుంటే.. తిరుగులేని నాయకుడిగా ఎదుగుతావు అని నన్ను మొదట గుర్తించింది రోశయ్యే’ అని రేవంత్‌రెడ్డి చెప్పారు. రోశయ్యతో అసెంబ్లీలో సంవాదం నడిచేదని, ఆయన విమర్శలు చురకలా ఉండేవని, ఎవరినీ దూషించేవారు కాదని అన్నారు. రాష్ట్రం విడిపోయినా.. ఆయన మర్యాదను, గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో నగరం నడిబొడ్డున స్థలం కేటాయించి విగ్రహం పెట్టామని తెలిపారు. అయితే ఏపీకి చెందిన రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఎలా పెడతారంటూ చాలా మంది విమర్శలు చేశారని అన్నారు. కానీ, “ఓ సమావేశంలో రోశయ్య మాట్లాడుతూ తాను ఆ గ్రామం నుంచి, ప్రాంతం (ఏపీ) నుంచి అన్నీ అమ్ముకొని బల్కంపేటకు వచ్చి నాలుగు దశాబ్దాలు అయిందని చెప్పారు. తాను హైదరాబాదీనే అని, మంచైనా, చెడైనా ఇక్కడేనని అన్నారు” అని సీఎం రేవంత్ వివరించారు. **ప్రపంచస్థాయి నాయకుడు మీ వాడే..** సాధారణంగా జిల్లా, ప్రాంతం, రాష్ట్ర, దేశ నాయకులను చూస్తామని, కానీ.. ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కడు మహాత్మా గాంధీ అని సీఎం రేవంత్ అన్నారు. భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి నాయకుడు ఎవరనే చర్చ వస్తే.. అది ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అని చెప్పాల్సిందేనన్నారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అని, జాతీయ అధ్యక్షుడిగానూ ఆయన బాధ్యతలు నిర్వర్తించారని చెప్పారు. ఇక ఏఐసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన సీతారాం కేసరి, ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షుడిగా రోశయ్య, కేంద్ర హోంమంత్రిగా సేవలందించిన నంధ్యాలకు చెందిన పెండెకంటి వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్యులేనని గుర్తు చేశారు. లాలా లజపతిరాయ్, సీతారాం కేసరి, పొట్టి శ్రీరాములు వంటి గొప్ప వ్యక్తులు ఆర్యవైశ్య సమాజం నుంచి ఉన్నారని గుర్తు చేశారు.

దేశ స్వాతంత్ర్యం, సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలిస్తే.. ఏపీ సాధనకు పొట్టి శ్రీరాములు అమరులయ్యారని కొనియాడారు. ఆర్భాటం, ప్రచారాలకు దూరంగా ఉండడం వల్ల ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు రాలేదన్నారు. ఆర్యవైశ్యుల పట్ల తమ ప్రభుత్వానికి విశ్వాసం, నమ్మకం ఉందని చెప్పారు. ‘మీరు ఐక్యంగా ఉంటే మాకందరికీ కూడా మీకు ఇవ్వాల్సిన తప్పని పరిస్థితి వస్తుంది’ అని సీఎం అన్నారు.

# కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ సెప్టెంబర్ 13:** కీలక ఖనిజాలను ఆయుధాలుగా మారిస్తే అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతాయని ప్రధాని నరేంద్ర మోడీ బ్రిక్స్ సభ్యదేశాలను హెచ్చరించారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనప్పటికీ వాటిని తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ఆదివారం ప్రసంగిస్తూ ‘సాంకేతిక తను, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చడం మన పురోగతికి ఆటంకం కలిగిస్తుంది. అందుకే సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో మేము అందరినీ కలుపుకొని వెళతాం’ అని చెప్పారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు నిరంతరం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ అవి సాధారణ ప్రజల జీవితాలపై ప్రతికూ ల, విస్తృత ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. **సంక్షోభాలు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కావడం లేదు** మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరాలకు అంతరాయాలు...ఇలా ఏ సంక్షోభం ఎదురైనా అది ఒకే ప్రాంతానికి పరిమితం కావడం లేదని ప్రధాని అన్నారు. ‘అందువల్లనే కష్టాలను తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చాము. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సిద్ధమవడం, తక్షణ చర్యలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. అంటు వ్యాధుల నివారణ కోసం బ్రిక్స్‌లో ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటుపై అంగీకారం కుదిరింది. హెచ్చరికల డేటాకు సంబంధించిన మార్గదర్శకాలను సిద్ధం చేశాము. బ్రిక్స్ సహకార వ్యవస్థ మన సరఫరాలను మరింత విశ్వసనీయంగా మారుస్తుంది’ అని ఆయన వివరించారు. ప్రపంచ సంక్షోభాల నివారణ కోసం నిర్ణయాలు తీసుకోవడంతో గ్లోబల్ సౌత్ దేశాలు వెనుకబడుతున్నాయని చెప్పారు. ఈ దేశాలు నిబంధనలను పాటించేవిగా ఉండకూడదని, వాటిని రూపొందించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. అభివృద్ధి కోసం కృషి చేసే సమయంలో పర్యావరణానికి హాని కలిగించవద్దని మోడీ సూచించారు. **మానవాభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యత అవసరం** మానవాభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరముందని ప్రధాని నొక్కిచెప్పా రు. సుస్థిరతకు ఇదే పునాది అని,ఆ దిశగా భారత్ అనేక కార్యక్రమాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వకోసం బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించామన్నారు. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిం చి ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత,స్థితిస్థాపకత అనే నాలుగంశాలపై తమ ప్రయత్నాలను కేంద్రీకరించామని, సభ్యదేశాల సహకారం, మద్దతుతో ఉమ్మడి దృక్పథాన్ని అందరికీ ప్రయోజనకరమైన సహకారంగా మార్చగలగడం తనకు సంతోషాన్ని కలిగించిందని మోడీ చెప్పారు. **సహకారంలో అందరినీ భాగస్వాములను చేయాలి** ఆవిష్కరణల విభాగంలో బ్రిక్స్ ఇంక్యుబేటర్ వ్యవస్థ సభ్యదేశాల స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానిస్తుందని మోడీ తెలిపారు. వినూత్నమైన, విస్తరించదగిన పరిష్కారాలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.

# పదవి అలంకారమే..ప్రజల కోసం పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

స్థానికంగా ఉండాలనేవాడని, ఇప్పుడు అతని కోరిక తీరిందని, ప్రజల మధ్య ఉండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. మేం నమ్మిన వైఎస్ కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశామన్నారు. కొందరు వార్డు మెంబర్ పదవికి కూడా రాజీనామా చేయడం లేదన్నారు. ఎప్పుడూ అధికార పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష పార్టీలో చేరేవారమన్నారు. గతంలో కొందరు గుంట నక్కలు మాకు టికెట్ దక్కకుండా చేశాయన్నారు. కాంగ్రెస్ లో టికెట్ రాకపోతే కేసీఆర్ పిలిచి మంత్రిని ఓడించడానికి వరంగల్ తూర్పులో పోటీ చేయాలని చెప్పారన్నారు. అందుకే పరకాల నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేసి యాభై వేల పైచిలుకు మెజారిటీతో గెలిచానని గుర్తుచేశారు. వరంగల్ తూర్పులో మేం గెలిచినందుకే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. కొండా మురళీ ఉన్నారనే ధైర్యంతో ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఆయన తమ్ముడు, కొడుకు భూకబ్జాలు చేశారని, షాపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కార్పొరేటర్ గా గెలవలేనోడు నా రాజీనామా కోరుతున్నాడని ఎద్దేవా చేశారు. 32 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎంపీపీ నుంచి మంత్రి వరకు ఎన్నో రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొని ఎదిగానన్నారు. బరిలో నిలిచిన ప్రతి చోట మురళీ వెనుక ఉండి నడిపించారన్నారు. ఇప్పుడు అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని, ఏ సమయంలో ఏ పార్టీలో ఉంటారో తెలియడం లేదన్నారు. కొండా దంపతులు కాంగ్రెస్ ను వీడి వేరే పార్టీల్లో చేరుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయని వాటిని నమ్మొద్దని పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. మళ్లీ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానన్నారు. డీలిమిటేషన్ జరిగితే తప్ప ఆమెనే పోటీ చేస్తానన్నారు. రాహుల్ లక్ష్యం బీసీలను అభివృద్ధి చేయాలనేనని తెలిపారు. కొండా మురళీకి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవి వచ్చే అవకాశం ఉందని సురేఖ సూచనప్రాయంగా తెలిపారు. పరకాల నియోజక వర్గంలోని తండాల్లో రూ. 7.50 కోట్లతో రోడ్ల నిర్మాణానికి జీఓ తెచ్చానన్నారు. **రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం..: కొండా మురళీ** రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్సీ, సురేఖ భర్త కొండా మురళీ తెలిపారు. పదవులు వస్తాయి, పోతాయని, కానీ, మాట మీద నిలబడాలన్నారు. 24 డివిజన్ లలో కార్పొరేటర్లను గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు రాజీనామా చేస్తున్నావని స్వామి గౌడ్ అడిగారని, నచ్చకపోవడం వల్లే అని చెప్పి రాజీనామా చేశానన్నారు. నా మాట, సురేఖ మాట ఒక్కటే ఉంటుందని, నా బిడ్డ మాట మాత్రం వేరన్నారు. ఎక్కడన్నా కొండా మురళీ భూ కబ్జాలు చేశాడని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. కార్యకర్తలే మా బలం, మా ఊపిరి అన్నారు. **కొండా సురేఖకు మంత్రి పదవి ఇవ్వాలి : వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు** కొండా సురేఖకు మళ్లీ మంత్రి పదవి ఇవ్వాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బీసీ మహిళా నేతను బర్తరఫ్ చేయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్, నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్లు చింతాకుల అనిల్, కేడెల పద్మ, దామోదర్ యాదవ్, భోగి సువర్ణ ప్రవీణ్, బస్వరాజ్ కుమార్, బత్తిని వసుంధర, నాగపురి కల్పన, వీరగోని రాజ్ కుమార్, ముజీబ్, అక్తర్ పాల్గొన్నారు.

# పండుగ రోజే విచారణకు పిలుపు!

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రేవంత్ సర్కార్ క క్షపూరిత ధోరణి పరాకాష్టకు చేరింది. సోమవారం వినాయక చవితి రోజున పోలీస్ విచారణకు హాజరుకావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీ సులు నోటీసులు ఇవ్వడమే అందు కు నిదర్శనం. ఈ నెల 7న అసెంబ్లీ మూడో గేట్ వద్ద జరిగిన ఘటనలపై కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై కేసు నమోదైంది.వారు హైకోర్టును ఆశ్రయించడంతో మ ధ్యంతర బెయిల్ మంజూరు చేసి వి చారణకు సహకరించాలని సూచించింది. పనిదినాలను కాదని పండుగరోజే విచారణకు పిలువడం అనుమానాలకు తావిస్తున్నది. సోమవారం ఉదయం 10 గంటల కు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్ విచారణకు హాజరుకానున్నారు. రేవంత్ అధికా రం చేపట్టినప్పటి నుంచి ఇదే విపరీత ధోరణి అవలంబిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# చైనా మరో ఘనత

**తొలి అక్షరం/బీజింగ్ సెప్టెంబర్ 13:** అంతరిక్ష రంగంలో వేగంగా దూసుకెళ్తున్న చైనా మరో కీలక ఘనత సాధించింది. ప్రపంచ అంతరిక్ష మౌలిక వసతుల నిర్మాణంలో రెండో స్థానంలో నిలిచింది. తాజా అంతర్జాతీయ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అమెరికా అగ్రస్థానంలో ఉండగా, జపాన్, రష్యా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, భారత్, ఇటలీ, నెదర్లాండ్స్ తదుపరి స్థానాల్లో నిలిచాయి. భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థతో అంతరిక్ష మౌలిక వసతులు మరింతగా మమేకం కానుండటంతో.. రాబోయే దశాబ్దంలో ఈ రంగం ప్రపంచ భౌగోళిక-రాజకీయ, సాంకేతిక పోటీకి ప్రధాన వేదికగా మారనుందని నివేదిక పేర్కొంది. బీజింగ్‌లో జరిగిన 2026 చైనా అంతర్జాతీయ సేవల వాణిజ్య ప్రదర్శన సందర్భంగా 2026 గ్లోబల్ స్పేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెస్‌మెంట్ః నివేదికను విడుదల చేశారు. అంతరిక్షంలోని వివిధ ప్రాంతాల మధ్య అనుసం ధానానికి అవసరమైన మౌలిక వసతుల ఆధారంగా ప్రపంచంలోని 48 ఆర్థిక వ్యవస్థలను ఈ నివేదిక అంచనా వేసింది. అంతరిక్ష మౌలిక వసతుల అంచనాలో హార్డ్‌వేర్‌తోపాటు సాఫ్ట్‌వేర్ అంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు. జీవన సహాయక వ్యవస్థలు, ప్రయోగ-రవాణా వ్యవస్థలు, సమాచార వ్యవస్థలు, ఇంధన వనరులు, చట్టాలు, నిబంధనల వివాదాల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక అంశాలను పరిశీలించారు.

# పల్నాడు జిల్లాలో విషాదం .. పిడుగుపాటుకు నలుగురు మృతి

**తొలి అక్షరం/అమరావతి సెప్టెంబర్ 13:** ఏపీలోని పల్నాడు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై నలుగురు మృతి చెందారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీనికితోటు ఈదురుగాలులు, పిడుగుల పడుతున్నాయి.నరసరావుపేట నియోజకవర్గంలో పిడుగుపాటుతో నాగమ్మ, వెంకాయమ్మ, వెంకటయ్య, చిన్న కోటేశ్వరావు అనే నలుగురు మృతి చెందారు. ఈ ఘటనలో మూడు ఆటోలు,కొబ్బరి, మామిడి చెట్లు దెబ్బతిన్నాయి .

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**తొలి అక్షరం/అమరావతి, సెప్టెంబర్ 13:**వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. దేశ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి.. నదులు, వృక్షాలు, పర్వతాలు, జీవరాశులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. తొలి పూజలందుకునే వినాయకుడి అర్చనలో ఉపయోగించే పత్రి, పుష్పాలు వృక్ష సంపదతో, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటుతాయని అన్నారు. **పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు..** వినాయకచవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని సూచించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# మెగా డీఎస్సీలో భారీ స్కామ్..

(మొదటి పేజీ తరువాయి)

జగన్ నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులు వచ్చాయి. ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నిం చారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు.విమర్శలు వెల్లువెత్తిన తర్వాత ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే.. డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-1-A కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-11-B లో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా..? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా..? అని ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. వైద్యరంగంలో బ్రాండ్‌గా విస్తరించేందుకు టిమ్స్, కొత్తగా ఉస్మానియా దవాఖానలు నిర్మిస్తున్నామని, మెడికల్ కాలేజీలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రోబోటిక్ సర్జరీ పితామహుడు డా.సుధీర్ శ్రీవాత్సవ సేవలను ఉపయోగించు కుంటున్నామని తెలిపారు. ‘రాష్ట్రంలోని ఎంఎన్‌జే, టిమ్స్‌లు, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలతోపాటు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని జీజీహెచ్‌లలో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు.

# 2029 కల్లా ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ రద్దు, క్రిమినల్ న్యాయ వ్యవస్థలో మార్పులు, జాతీయ భద్రత సహా పలు అంశాలను ప్రస్తావించారు. కేంద్రంలోని మోదీ సర్కార్ ఉగ్రవాదం పట్ల ‘జీరో టాలరెన్స్’ విధానాన్ని అనుసరిస్తున్నట్టు చెప్పారు.మణిపూర్‌లో ఎన్ఆర్సీపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ముస్లిం మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశామని అన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో యూసీసీని ప్రవేశపెట్టామని, 2029 లోక్‌సభ ఎన్నికల లోగా బీజేపీ నేతృత్వంలోని 21 రాష్ట్రాలు యూసీసీని స్వీకరిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. భారతీయ న్యాయ సంహిత ద్వారా ప్రభుత్వం ఈ వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. జాతీయ భద్రతపై మాట్లాడుతూ, 370 రద్దు రక్తపాతం లేకుండా జరిగిందన్నారు. మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ ఒకే విధమైన వ్యక్తిగత చట్టాలను వర్తింపజేయటమే ‘యూసీసీ’.

# రాష్ట్ర ప్రజలకు సిఎం రేవంత్ వినాయక చవితి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

# ఉమ్మడి వ్యూహమే అపూర్వ విజయం

**● సీఐడీ డీజీ,సీనియర్ ఐపీఎస్ అధికారిణి చారు సిన్హా ● న్యాయ వ్యవస్థ,పోలీస్ శాఖ సమిష్టి కృషితో కొత్త చరిత్ర ● రాష్ట్రంలో ముగిసిన 3వ జాతీయ లోక్ అదాలత్ ● ఒకే రోజు 1.51 లక్షల కేసుల పరిష్కారం**

**● సైబర్ బాధితుల ఖాతాల్లోకి రూ.42.29 కోట్ల సొమ్ము రీఫండ్ ● 15,944 కేసులతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన హైదరాబాద్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 13:** ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలం, ధనం వృథా చేసుకోవడం కంటే లోక్ అదాలత్ ద్వారా కేసులను సామరస్యంగా ముగించుకోవడమే బాధితులకు ఉత్తమమైన మార్గం అని తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సీనియర్ ఐపిఎస్ అధికారిణి చారు సిన్హా పిలుపునిచ్చారు. వివాదాలకు స్వస్తి పలికి,ప్రజలకు తక్షణ న్యాయం అందించడమే ధ్యేయంగా నిర్వహించిన 3వ జాతీయ లోక్ అదాలత్ తెలంగాణలో అపూర్వ విజయాన్ని సాధించి నయా రికార్డు సృష్టించింది.ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా సాగిన ఈ బృహత్తర కార్యక్రమంలో రాజీపడదగిన నేర సంబంధిత వివాదాలు,సైబర్ మోసాలు,వాహన చలాన్లతో సహా మొత్తం 1,51,164 కేసులు ఒక్క రోజే పరిష్కారమయ్యాయి. సుదీర్ఘకాలంగా సాగుతున్న కేసులకు ముగింపు పలికి, ప్రజల సమయాన్ని,ధనాన్ని కాపాడటంలో ఈ ప్రక్రియ అద్భుత ఫలితాలను అందించింది. **సైబర్ బాధితులకు ఊరట..రూ. 42.29 కోట్లు రీఫండ్:** డిజిటల్ మాయగాళ్ల బారిన పడి సొమ్ము కోల్పోయిన అమాయకులకు ఈ లోక్ అదాలత్ సంజీవనిలా మారింది.సైబర్ క్రైమ్‌లకు సంబంధించి 3,896 కేసులను ఒకేసారి పరిష్కరించారు. మోసపోయిన బాధితులకు చెందాల్సిన రూ. 42.29 కోట్ల భారీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే రీఫండ్ చేయించి బాధితుల ముఖాల్లో ఆనందం నింపారు. **కేసుల పరిష్కారంలో అగ్రస్థానంలో నిలిచిన టాప్-5 పోలీస్ యూనిట్లు:** ఈ నెల 3 నుంచే ప్రారంభమైన పూర్వ-సమస్య పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 12తో దిగ్విజయంగా ముగిసింది .కక్షిదారుల మధ్య సయోధ్య కుదిర్చి, కేసుల ముగింపులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలుగా హైదరాబాద్-15,944 కేసులు,ఖమ్మం-10,955 కేసులు, గద్వాల్- 8,469 కేసులు,వరంగల్ 8,404 కేసులు,మల్కాజిగిరి-8,109 కేసులు పరిష్కారం అయ్యాయి. **పరిష్కారమైన కేసుల సమగ్ర వివరాలు:** మోటార్ వాహనాల చట్టం (ఎంవిఎ) కేసులు: 62,969 ఈ-పెట్టీ కేసులు: 61,052 మొత్తం రాజీపడ్డ ఎఫ్ఐఆర్ కేసులు: 21,843 సైబర్ నేరాల బాధితుల కేసులు: 3,896 విపత్తు నిర్వహణ చట్టం కేసులు: 1,404 సమన్వయ కృషికి దక్కిన ఫలితం: తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ (టిజీఎల్ఎస్ఎ), జిల్లా జడ్జిలు, మేజిస్ట్రేట్లు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలు, పోలీస్ కమిషనర్లు,జిల్లా ఎస్పీల ఏకీకృత, సమన్వయ కృషి వల్లే ఈ భారీ స్థాయిలో కేసులను పరిష్కరించడం సాధ్యపడిందని నేర పరిశోధన విభాగం(సిఐడి)డైరెక్టర్ జనరల్ చారు సిన్హా కొనియాడారు.

# ఓపెన్ ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**● సీపీఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 13:** చౌటుప్పల్‌లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న ఓపెన్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ డిమాండ్ చేశారు. సీపీఎం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరుతూ నిరసన చేపట్టారు.హైవే పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాత ఊరి నుంచి ప్రభుత్వ ఆసుపత్రి, కళాశాల, ఆదివారం అంగడికి వెళ్లాలంటే రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాల ముప్పు ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా మంత్రి చొరవ తీసుకుని తంగడిపల్లి, బస్టాండ్ ఎదురుగా నిర్మిస్తున్న ఓపెన్ ఫ్లైఓవర్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.డి. పాషా, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, ఉస్కాకుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, ఎం.డి. రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- స్వర్గీయ కాసం లక్ష్మారెడ్డి చొరవతోనే కట్టు కాలువ అభివృద్ధి పనులు**



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 13:** నెల్లికుదురు పెద్ద చెరువు కట్టు కాల్వ అభివృద్ధి, పూడికతీత కోసం ఎన్నో సంవత్సరాలుగా కృషి చేసిన స్వర్గీయ కాసం లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం. ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడి వాగు పూడికతీతకు, కట్టు కాల్వ పూడికతీతకు ఎంతో శ్రమించిన కాసం లక్ష్మారెడ్డి, ఈరోజు మన మధ్య లేకపోవడం నిజంగా దురదృష్టకరం. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మరోసారి స్మరించుకుంటూ అభినందనలు తెలియజేయడం జరిగింది.గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఈ కాల్వకు నిధులు మంజూరు చేసి, ఆకేరువాగును దాదాపు మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల మేర పూడికతీసి, ఆకేరువాగు నుంచి నెల్లికుదురు పెద్ద చెరువుకు నీరు సక్రమంగా చేరేలా చర్యలు చేపట్టడం జరిగింది.అయితే గత పది, పదిహేను సంవత్సరాలుగా కాల్వలో చెట్లు, చేమలు పెరిగి, పూడిక పేరుకుపోయి రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నోసార్లు దరఖాస్తులు ఇచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు ముందుకు వచ్చింది.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఆకేరువాగు నుంచి ఏడు, ఎనిమిది అడుగుల ఎత్తుతో వరద నీరు ప్రవహిస్తుండటంతో, పెద్ద చెరువుకు నీరు చేరుతున్న దృశ్యాన్ని చూసి రైతులు ఎంతో ఆనందం, ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు రైతుల పొలాలకు సాగునీటికి ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కట్టు కాల్వ మరమ్మతులు, పూడికతీత కోసం రూ.37 లక్షల నిధులు మంజూరు చేయించిన మానుకోట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మురళీనాయక్ కి నెల్లికుదురు మండల ప్రజలు, రైతుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.రైతుల సమస్యలను గుర్తించి, సాగునీటి వనరుల పరిరక్షణకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, సేవలను మండల ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు.రైతుల పక్షాన నిలిచే నాయకత్వానికి, నెల్లికుదురు రైతుల చిరకాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కి ఎప్పటికీ రుణపడి ఉంటామని మండల ప్రజలు, రైతులు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకుల డీసీసీ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు ఇట్టే దేవేందర్ , మంచాల వెంకన్న , డిసిసి డైరెక్టర్ రావుల సతీష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, ఎండి అఫ్రోజ్, కొరివిశెట్టి వెంకన్న, బాబురావు, బండి శ్రీనివాస్, రఘుపతి, యాకయ్య, మల్లయ్య, కరణేశాయి, కొంపెలి శ్రీశైలం, గుండెపేన్ ఐలయ్య, చంద్రు సాయి, సలుగు విరేష్, మౌనేందర్, మాదాస్ రవి, బన్నీ, సాయి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షణ కవచం తెలంగాణ సైబర్ బ్యూరో

**- సైబర్ బాధితులకు కొండంత అండ**
**- అపరిచితుడికి మీ రహస్యాలు చెప్పొద్దు**
**- సైబర్ నేరగాళ్లకు చెక్**
**- బాధితులకు రూ.139.68 కోట్లు వాపస్**
**- మోసపోయానని నిరాశ చెందవద్దు**
**- 1930కి ఫోన్ చేస్తే పైసా పైసా రికవరీ**
**- టిజీసిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్,ఐపీఎస్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 13:** చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు సైబర్ మోసానికి గురయ్యాక కన్నీళ్లు పెట్టుకోవడం కంటే, డిజిటల్ ప్రపంచంలో అడుగు పెట్టే ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండటమే ప్రజలకు అసలైన రక్షణ.నేటి సాంకేతిక యుగంలో కంటికి కనిపించని శత్రువులు అమాయకుల కష్టార్జితాన్ని కాజేసేందుకు రకరకాల వలలు విసురుతున్నారు. అయితే సైబర్ నేరగాళ్ల మాయవలలో చిక్కుకుని ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తెలంగాణ పోలీసులు కొండంత అండగా నిలుస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 24,189 మంది బాధితులకు ఏకంగా రూ.139.68 కోట్లను రీఫండ్ చేయించి బాధితులకు ఆర్థిక న్యాయం అందించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజీసిఎస్బి) దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజీసిఎస్బి) డైరెక్టర్,ఐపీఎస్ అధికారిణి శిఖా గోయల్ తెలిపారు. **లోక్ అదాలత్ వేదికగా రూ.42.28 కోట్లు వాపస్:** ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో లీగల్ సర్వీసెస్ అథారిటీ,బ్యాంకులు,డిజిటల్ పేమెంట్ సేవా సంస్థలతో పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా సమన్వయం చేసుకుంది.ఫలితంగా 3,896 మంది బాధితులకు సంబంధించి రూ.42.28 కోట్ల సొమ్మును బాధితులకు తిరిగి ఇప్పించగలిగారు. **రీఫండ్‌లలో ముందంజలో ఉన్న యూనిట్లు:** సైబరాబాద్:942 మంది బాధితులకు రూ.14.19 కోట్లు టిజీసిఎస్బి: 41 మంది బాధితులకు రూ.10.55 కోట్లు రాచకొండ/మల్కాజ్‌గిరి: 1,024 మంది బాధితులకు రూ.5.27 కోట్లు హైదరాబాద్: 530 మంది బాధితులకు రూ.5.02 కోట్లు సూర్యాపేట: 34 మంది బాధితులకు రూ.0.76 కోట్లు **కోర్టు గుమ్మం తొక్కకుండానే నగదు రీఫండ్..ఎంఆర్ఎం విప్లవం:** కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తీసుకొచ్చిన మనీ రీస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం) తెలంగాణలో అత్యంత పటిష్టంగా అమలవుతోందని శిఖా గోయల్ తెలిపారు.ఈ సాంకేతిక విధానం ద్వారా బాధితులు కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండానే నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకి నగదు రీఫండ్ అవుతోందన్నారు. కేవలం ఈ ఎంఆర్ఎం విధానం ద్వారానే జూన్ 2026 నుంచి ఇప్పటివరకు 9,355 మందికి రూ.27.23 కోట్లు వాపస్ ఇప్పించామని చెప్పారు.బ్యూరో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 73,204 మంది బాధితులకు ఏకంగా రూ.514.93 కోట్లు రీఫండ్ చేయించినట్లు ఆమె వివరించారు. **అపరిచితుడికి మీ రహస్యాలు చెప్పొద్దు:** సైబర్ ముప్పుల బారిన పడకుండా ఉండటానికి శిఖా గోయల్,ఐపీఎస్ పౌరులకు క్రింది ముఖ్యమైన హెచ్చరికలు చేశారు. **గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేస్తేనే రికవరీ సులభం:** ఆలస్యమమృతం విషం అనే నానుడి సైబర్ నేరాల విషయంలో వందకు వంద శాతం నిజం.సైబర్ మోసానికి గురైన వెంటనే 'గోల్డెన్ అవర్' (తొలి 60 నిమిషాలు) లోనే స్పందించి 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు నమోదు చేయండి.ఎంత త్వరగా రిపోర్ట్ చేస్తే, నేరస్థులు కాజేసిన డబ్బును బ్యాంక్ ఖాతాల్లో ఫ్రీజ్ చేసి రికవరీ చేసే అవకాశాలు అంత మెండుగా ఉంటాయి. **ప్రతి పౌరుడూ పాటించాల్సిన 3 డిజిటల్ కవచాలు:** రహస్య వివరాలు షేర్ చేయవద్దు: ఎలాంటి పరిస్థితుల్లోనూ అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లు లేదా బ్యాంకింగ్ వివరాలు తెలియజేయకూడదు. నకిలీ నెంబర్ లు నమ్మొద్దు: కస్టమర్ కేర్ నంబర్ల కోసం గూగుల్ సెర్చ్ చేసి మోసపోకూడదు, కేవలం అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలి. అనుమానాస్పద లింక్‌లు క్లిక్ చేయొద్దు: ఎస్ఎమ్ఎస్, వాట్సాప్, ఈమెయిల్ లేదా సోషల్ మీడియాలో వచ్చే తెలియని ఆఫర్లు, లక్కీ డ్రా లింక్‌లను క్లిక్ చేసి ముప్పు కొనితెచ్చుకోవద్దు అని టిజీసిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్,ఐపీఎస్ హెచ్చరించారు.




# ఐక్యతే ఆయుధం..ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

**- పదవులు బాధ్యత కోసం..సంఘం సేవ కోసం:**
**- మహబూబాబాద్ జిల్లా టిజీ బిబిజీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం**
**- నూతన ప్రతిభావంతులకు ఘనంగా సన్మాన కార్యక్రమం**
**- దిశానిర్దేశం చేసిన రాష్ట్ర కమిటీ నాయకత్వం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్13:** ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, యువతకు సరైన మార్గదర్శకత్వం, సామాజిక వికాసమే ధ్యేయంగా తెలంగాణ బిబిజే ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతినిధుల మహాసభ అత్యంత ఉత్సాహభరిత,ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతమైంది. **రాష్ట్ర నాయకత్వం మార్గదర్శకత్వం:** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీవాటి శ్రీనాథ్,జనరల్ సెక్రటరీ పస్తం ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు గగనం శీనయ్య, వైస్ ప్రెసిడెంట్ ఊర రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్వతం శంకర్ నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు.గడిచిన



నెల రోజులుగా జిల్లాలోని ఉద్యోగ మిత్రులను సమన్వయం చేసి సభను దిగ్విజయం చేయడంలో కీలకపాత్ర పోషించిన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నిడిగొండ అనిల్ కుమార్‌ను రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా కొనియాడింది. **మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం:** జిల్లా అధ్యక్షులుగా కిన్నెర శ్రీరాములు, గౌరవ అధ్యక్షులుగా గంధం వెంకన్న, ఉపాధ్యక్షులుగా కడెం గోపాల్, మహిళా ఉపాధ్యక్షులుగా కిన్నెర వనిత, తూర్పటి సాయమ్మ, జనరల్ సెక్రటరీగా తూర్పటి పర్వతాలు, జాయింట్ సెక్రటరీలుగా కళ్యాణ్ నగేష్, తూర్పటి సాయి కిరణ్, ట్రెజరర్గా గంధం కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సిరిపాటి రాజేంద్ర,తూర్పటి విష్ణు,నిడికొండ హరీష్, చీఫ్ అడ్వైజర్గా కిన్నెర సురేష్, కిన్నెర సంజీవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **కొత్తగా కొలువులు సాధించిన వారికి ఘన సన్మానం** ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగ మిత్రులను సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ...నూతన ఉద్యోగుల విజయం స్థానిక విద్యార్థులకు,నిరుద్యోగ యువతకు ఎనలేని స్ఫూర్తినిస్తుంది అని అన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాజ వికాసానికి తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. **పదవులు బాధ్యత కోసం..సంఘం సేవ కోసం:** సంఘం ఐక్యతనే భావితరాల భవిష్యత్తుకు బలమైన పునాది అని నూతన కార్యవర్గం స్పష్టం చేసింది. సీనియర్ల అమూల్యమైన సూచనలు, యువ ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యంతో జిల్లాలో విద్య, ఉద్యోగ అవకాశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఆర్‌టీసీ రిటైర్డ్ ఉద్యోగి నిడిగొండ వెంకటరాములుతో పాటు ఉద్యోగ మిత్రులు కడెం యాకయ్య, అల్లం తిరుమలేష్, టేకు సాగర్, టేకు ఉమేష్, జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడినే పూజించాలి

- మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్



**తొలి అక్షరం/చౌటుప్పల్: సెప్టెంబర్ 13:** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో, చౌటుప్పల్ సుధా పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవ్వారు శ్రీనివాస్ ప్రసాద్ సౌజన్యంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తన చేతుల మీదుగా ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవచ్చని తెలిపారు. "మట్టి వినాయక విగ్రహాలను పూజించండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే సందేశంతో గత పదేళ్లుగా లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వందలాది మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, అధ్యక్షులు ఎండి అతహర్ పాషా, కోశాధికారి బత్తిని రఘు, గోశిక కరుణాకర్, కాసుల వెంకటేశం, కొసనం రామ్ రెడ్డి, పోలోజు శ్రీనివాస చారి, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చిలువేరు మంగయ్య, వనం రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, సురోజు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం సబ్‌స్టేషన్ రహదారి అధ్వానం

- రెండేళ్లుగా గుంతలమయమైన రహదారి.. ప్రజలకు తప్పని ఇబ్బందులు



**తొలి అక్షరం/ ఏన్కూర్ సెప్టెంబర్ 13:** జన్నారం గ్రామంలోని సబ్‌స్టేషన్ సమీప రహదారి రెండేళ్లుగా అధ్వానంగా మారడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు తెలిపారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందన్నారు. అధికారులు స్పందించి రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కట్టు కాలువ గేట్లు తెరిచిన సర్పంచ్ బండి శ్రీనివాస్



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 13:** నెల్లికుదురు మండల స్థానిక కేంద్రంలో ఉన్నటువంటి రామన్నగూడెం గ్రామం నెల్లికుదురు మధ్యన ఉండే పెద్ద చెరువుకి నిన్న రాత్రి ఎడతెరిపిలేని వర్షం పడడం వలన సెలయేరు నుండి వచ్చే కాలువ నెల్లికుదురు పెద్ద చెరువుకు నీళ్లు రావడానికి కట్టు కాలువ ఉంటుంది దానిని నిన్న వర్షం పడడం వలన ఆ కాలువ మత్తడి దగ్గరికి వెళ్లి నీళ్లు వచ్చే గేటును సర్పంచ్ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి నీళు వచ్చే గేటు తెరవడం జరిగింది. సర్పంచ్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రాత్రి కురిసిన వర్షం వలన నెల్లికుదురు పెద్దచెరువుకి నీళ్లు కట్టు కాలువ ద్వారా చెరువులోకి చేరుకుంటున్నాయి. ఈ నీళ్లు చేరడం వలన రామన్నగూడెం గ్రామ ప్రజలు రైతులు నెల్లికుదురు గ్రామ ప్రజలు, రైతులు, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. రైతులకి పంట పొలాలు ఎండిపోతుంటే ఈ వర్షం వలన రైతులకి ఉపశమనం కలిగించిందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నె వెంకన్న, పాశం శోభన్, దొమ్మాటి మధుసూదన్, బాబు, పాశం అశోక్, కనకం క్రిష్టయ్య, గాండ్ల వీరయ్య, గోలి యాదగిరి, శివరాత్రి వెంకన్న, పాశం వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

# మందోల్లగూడెంలో బీజేపీ సర్వసభ్య సమావేశం

- బీజేవైఎం గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక, అధ్యక్షుడిగా వల్లూరు లింగస్వామి



**తొలి అక్షరం /చౌటుప్పల్ సెప్టెంబర్ 13:** చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, బూత్ అధ్యక్షులు నెట్టు అంజయ్య, సప్పిడి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం, పార్టీ సీనియర్ నాయకులు యాట సత్తయ్య, మునగాల వెంకటరెడ్డి, పగిళ్ల అంజిరెడ్డి, యాట భాను, నాలుగో వార్డు సభ్యురాలు కందగట్ల భవాని రామకృష్ణతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేయడంపై చర్చించారు. అనంతరం భారతీయ జనతా యువమోర్చా మందోల్లగూడెం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేవైఎం గ్రామ శాఖ అధ్యక్షుడిగా వల్లూరు లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా గుండు సాయి, ప్రధాన కార్యదర్శిగా యాట రాజేష్, సహాయ కార్యదర్శిగా మల్లెబోయిన శివకుమార్, సలహాదారుగా యాట నిఖిల్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. యువమోర్చా ఆధ్వర్యంలో గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేయాలని నాయకులు సూచించారు.

# కామన్ పరామర్శించిన వివేక్.. చుక్కమ్మ చిత్రపటానికి నివాళులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13:** అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు ను డి ఎస్ ఎఫ్ ఐ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వివేక్ పరామర్శించారు. సంజీవరావు మాతృమూర్తి కామ చుక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం జిల్లాలోని కురవి మండలంలోని తాళ్ల సంకీసలో దశదిన కార్యానికి హాజరై వివేక్ వారి చిత్రపటానికి నివాళు లు అర్పించారు. అనంతరం కామ సంజీవరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చుక్కమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. వారి వెంట రాష్ట్ర నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్, భూక్యా శ్రీకాంత్, బానోత్ దేవేందర్, శివ వర్మ, రమేష్, జవహర్, కొప్పుల కిరణ్, సంతోష్, తరుణ్, అజయ్ తదితరులు ఉన్నారు.

# 200 మొక్కలు నాటిన మిషన్ భగీరథ ఉద్యోగస్తులు

- అధ్యక్షులు అంగోత్ స్వామి, ఉపాధ్యక్షులు లావుడియా మహేందర్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మిషన్ భగీరథ ఉద్యోగస్తులు హరితహారం లో భాగంగా భాగంగా పత్తిపాక సంపు నుండి. జి ఎల్ బి ఆర్ వరకు 200. మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల్ సూపర్వైజర్. అశోక్ . మరియు. అధ్యక్షులు. అంగోత్ స్వామిఉపాధ్యక్షులు. లావుడియ మహేందర్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ముడిదేని శ్రీకాంత్. కందాలపు రాజకుమార్. బోడ సురేష్. మారబోయిన రాజు. బాలకిషన్. రాహుల్. సతీష్. సంతోష్. సుభాష్.. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం పరిరక్షణకై బీజేవైఎం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

- బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోల భరత్ వీర్, నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనూష అశోక్ పటేల్.



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బీజేవైఎం వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లిఖిత్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్కొండ హైస్కూల్ సెంటర్‌లో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోల భారత్ వీర్ నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనుష- అశోక్ పటేల్ హాజరయ్యారు, ఈ సందర్భంగా లిఖిత్ గౌడ్ మాట్లాడుతూ మన సంప్రదాయాన్ని కాపాడుతూనే మన ప్రకృతిని కూడా కాపాడుకోవాలి. మట్టి విగ్రహాల వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రకృతి పరిరక్షణ కోసం బీజేపీబీజేవైఎం యువత ఎప్పుడూ ముందుంటుంది. ఈ ఉద్యమం మరింత విస్తరించేలా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల ప్రబారిఅంబాల రాంగోపాల్ కుడికాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి రాంపల్లిరాజగోపాల్, మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు శ్రీరంగం సంపత్ కెక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్ , రాపాక సందీప్ పసుల అశోక్ తో పాటు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోలి సంధ్య కుటుంబాన్ని పరామర్శించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్

- నిందితుడికి సత్వరమే కఠిన శిక్ష పడేలా కోర్టు ద్వారా కృషి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13:** డోలి సంధ్య కుటుంబాన్ని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ పరామర్శించారు. ఆదివారం పట్టణంలోని మృతురాలు సంధ్య గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. సంధ్య కుటుంబానికి తాము అండగా ఉన్నామని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలిపెట్టబోమని భరోసా ఇచ్చారు. డోలి సంధ్య ఘటన వెలుగులోకి వచ్చిన మొదటి రోజు నుంచే డిఎస్ఎఫ్ఐ బాధిత కుటుంబానికి అండగా నిలిచి, న్యాయం కోసం తన వంతు పోరాటం చేస్తోంది. కుటుంబానికి న్యాయం జరిగే వరకు సంస్థ తరపున నిరంతరం అండగా ఉంటామని డాక్టర్ వివేక్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ, డోలి సంధ్యకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలను వేగవంతం చేసి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. "నిందితుడికి సత్వరమే కఠిన శిక్ష పడేలా సంబంధిత అధికారులతో మాట్లాడి, న్యాయపరంగా మా వంతు కృషి చేస్తాం. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని, కుటుంబానికి న్యాయం చేయడమే మా ప్రధాన లక్ష్యం మనీ ఆయన స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలు, యువతుల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వారి వెంట జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్, భూక్యా శ్రీకాంత్, శివ వర్మ, బానోత్ దేవేందర్, రమేష్, సంతోష్, మల్లం వంశీ, కొప్పుల కిరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నేత బామ్మ మృతి - నివాళులర్పించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 13:** కొర్లపాడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మాధగోని మహేష్ గౌడ్ అమ్మమ్మ తండు చంద్రమ్మ మృతి చెందగా, ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, గ్రామ అధ్యక్షుడు భయ్యా అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 13:** రామన్నపేట మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ గణనాథుని ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అందరూ పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# బత్తిని రాములు దశదినకర్మకు హాజరైన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 13:** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన బత్తిని రాములు దశదినకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్ , టిఇడబ్ల్యూజే (ఐజేయు )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్, శ్రీనివాస్, కత్తి సారయ్య, బస్వ శ్రీనివాస్, కల్లెపు నాగన్న, యాకన్న, బొమ్మగాని వీరన్న, బొమ్మగాని నారాయణ, కల్లెపు సుధాకర్, కానిస్టేబుల్ యాకన్న, కళ్లెపు కృష్ణ బంధుమిత్రులు తదిరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

-బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్.



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన చిదురాల రాజు– చందన ల కుమారుడు అగస్త్య రాజు మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని, చిన్నారి ని ఆశీర్వదించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , బ్లాక్ ప్రెసిడెంట్ పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదూనూరి సాయి కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబొయిన శ్రీకాంత్, గరికపాటి కృష్ణ రావు, రావుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి...

**- సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 13:** తెలంగాణ రైతాంగ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పిలుపునిచ్చారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని శనగపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశం అజ్మీర చందు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా చేసిన ఆయన మాట్లాడుతూ"1946-51 మధ్య నిజాం నిరంకుశ పాలనకు, దొరల, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయం. వెట్టి చాకిరి, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ప్రాణాలు అర్పించారు. ఆ పోరాటం ఫలితంగానే నిజాం రజాకార్ల నుండి తెలంగాణకు విముక్తి లభించింది. ఆ పోరాట వీరుల స్ఫూర్తితోనే నేటి తెలంగాణ సాధించుకున్నాం.ఆ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ నెల 17-09-2026 న ఉదయం 10 గంటలకు ఎ=టీ గార్డెన్, మహబూబాబాద్ లో తెలంగాణ రైతాంగ వార్షికోత్సవ సభ ను ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ సభను జయప్రదం చేయాలని శనగపురం ప్రజలకు, మహబూబాబాద్ పట్టణ ప్రజలకు పిలుపునిస్తున్నాం.

**"స్థానిక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు...'**

'మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనగపురం లో ప్రజలు అనేక స్థానిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. రైతులకు, పేదలకు పట్టాలు ఇవ్వాలి: శనగపురం పరిసర ప్రాంతాల్లో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న రైతులకు, గిరిజన రైతులకు ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదు. వెంటనే సర్వే చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇవ్వాలి. డ్రైనేజీ వ్యవస్థ లేదు: శనగపురంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కొంచెం వర్షం వస్తేనే ఇళ్లలోకి మురుగు నీరు వస్తుంది. దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వెంటనే శాశ్వత డ్రైనేజీ నిర్మించాలి. విద్యుత్ దీపాలు, స్తంభాలు: కాలనీలో చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు లేవు. ఉన్న చోట దీపాలు వెలగడం లేదు. రాత్రి పూట చీకటిలో మహిళలు, చిన్న పిల్లలు భయంతో బతుకుతున్నారు. వెంటనే కొత్త స్తంభాలు వేసి, రాజుణ దీపాలు ఏర్పాటు చేయాలి. ఇంటి నెంబర్లు లేవు: శనగపురంలో చాలా ఇళ్లకు ఇప్పటి వరకు మున్సిపాలిటీ ఇంటి నెంబర్లు ఇవ్వలేదు. దీని వల్ల ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డు, ఆధార్, కరెంటు కనెక్షన్ కు ఇబ్బందులు వస్తున్నాయి.ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి: శనగపురంలో వందలాది మంది పేదలు, గిరిజనులు గుడిసెలలో, రేకుల షెడ్లలో నివసిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలి. పక్షపాతం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలి. సమస్యలు పరిష్కారం కాకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బానోత్ వెంకన్న మహమ్మద్ రజాక్, బానోత్ సతీష్, బానోత్ శీను, గుగులోతు సురేష్, అజ్మీర విక్రమ్, ఆలు, బోడ శ్రీకృష్ణ, మంగీలాల్, గూగుల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి నెక్కొండ ఆర్య వైశ్యులు



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ఆర్యవైశ్యుల ఐక్యత, ఆత్మగౌరవాన్ని చాటేందుకు హైదరాబాద్‌లోనిర్వహించనున్న ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి నెక్కొండ మండలానికి చెందిన ముఖ్య ఆర్యవైశ్య నాయకులు బయలుదేరారు. ఉప్పల్ సమీపంలో ఆర్యవైశ్యుల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూమిపూజ చేయనున్న కార్యక్రమంతో పాటు అనంతరం నిర్వహించే బహిరంగ సభలో వారు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తమ ప్రాధాన్యాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని మండల అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, నెక్కొండ పీసీసీ మాజీ చైర్మన్ మారం రాము లు పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమానికి నెక్కొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొడ్డ విజయ్, పట్టణ ఆర్య సంఘ మాజీ మల్యాల రామచందర్, గందె రాజు, చారకొండ నరేష్ , మండల ఆర్యవైశ్య సంఘ కోశాధికారి కొనిజేటి బిక్షపతి, జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి దేసు లక్ష్మణ్ తదితరులు బయలుదేరారు.

# డా.మల్లాది శ్రీరామ్ రెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం

**- సన్మానించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**







**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ప్రముఖ శిశు వైద్యుడు డా.మల్లాది శ్రీరామ్ రెడ్డి ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ శిశు వైద్యులు డా.మల్లాది శ్రీరామ్ రెడ్డి ఐదు రాష్ట్రాల నుంచి ఎంపికై ఎమినెంట్ పీడియాట్రిషన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా సన్మానించి ఘనంగా సత్కరించారు.చిన్నారులకు విశిష్ట వైద్య సేవలు అందిస్తూ,వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన డా.మల్లాది శ్రీరామ్ రెడ్డి ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు.ఐదు రాష్ట్రాల నుంచి ఎంపికై జీవిత సాఫల్య పురస్కారం అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు.

# వికసిత భారత్ నిర్మాణానికి యువతే పునాది

- **బీజేపీ నాయకురాలు రావు పద్మ రెడ్డి**
- **హనుమకొండ 4వ డివిజన్‌లో బీజేపీలోకి భారీ చేరికలు**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 4వ డివిజన్ రెడ్డి కాలనీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గొర్రె ఓం ప్రకాష్ నేతృత్వంలో, డివిజన్ అధ్యక్షులు రేవంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రెడ్డి కాలనీ,యాదవ్ నగర్ ప్రాంతాల నుండి జంగా చరణ్ యాదవ్ నేతృత్వంలో దాదాపు 50 మంది యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి,బీజేపీ సైద్ధాంతిక విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన యువకులకు రావు పద్మ రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ..."వికసిత భారత్ నిర్మాణానికి యువతే పునాది" అని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ లక్ష్య సాధన కోసం యువత ముందుండి నడవాలని,దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు శివ,ఏడుకొండలు,ప్రభాకర్ రెడ్డి తో పాటు పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న పాలేరు వాగు



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 14:** శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మహబూబాబాద్ జిల్లా పెద్ద ముప్పారం సమీపంలోని పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది కొన్ని రోజులుగా వర్షాలు లేక ఎండిపోయిన వాగులు చెరువులు తాజా వర్షాలతో జలకాల సంతరించుకున్నాయి భారీ వర్షం కారణంగా పాలేరు వాగు పొంగి పొల్లడంతో పెద్ద ముప్పారం దంతాలపల్లి మధ్య రాకపోకలు అంతారం ఏర్పడింది దీంతో వాన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

# చెరువులోకి నీరు చేరేలా మరమ్మతులు



**తొలి అక్షరం / దంతాలపల్లి సెప్టెంబర్ 14:** దంతాలపల్లి లో ఆదివారం ఉదయం ప్రచురితమైన సర్పంచ్ పోనోట్టి బాలాజీ స్పందించారు యంత్ర సహాయంతో చెరువులోకి నీరు చేరేలా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పైపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు రైతుల సమస్య స్పందించి పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు

# సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

**- తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జన్నె యుగేందర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కళాకారులను ఆదుకుంటామని,ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి,మేనిఫెస్టోలో సైతం పొందుపరిచిందన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను ఆదుకుంటామని చెప్పడం కేవలం మాటలకే పరిమితం కాకుండా వెంటనే కార్యాచరణ చేపట్టాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు,ర్యాలీలు,రాస్తారోకోలు చేపడతామని,అవసరమైతే చలో రవీంద్రభారతిముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని జన్నె యుగేందర్ హెచ్చరించారు.తెలంగాణ కోసం పోరాడిన కళాకారులకు న్యాయం చేయాలి.కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ చేపట్టాలి అని ఆయన స్పష్టం చేశారు.

# మాల,మాదిగ ఉపకులాల ఐక్య వేదిక ధర్నాలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మాల,మాదిగ ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...దళితులను అవమానించే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పేర్కొన్నారు.దళితుల హక్కులు,ఆత్మగౌరవం కోసం మాల,మాదిగ ఉపకులాలన్నీ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలను తీవ్రంగా ఖండించారు.దళితులు వెళ్లిన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేసిన నీచపు సంస్కృతిపై మండిపడ్డారు.గత పది ఏళ్లలో దళితులను అనేక సందర్భాల్లో అవమానించిన బిఆర్ఎస్ పార్టీకి దళితుల సత్తా చూపించాలని అన్నారు.దళితుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.దళితుల ఆత్మగౌరవం,హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.దళితులను అవమానించే ఏ చర్యనూ సహించబోమని,ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీ తీరును ఎండగడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**- సికింద్రాబాద్ జోన్ సెంట్రల్ పీస్ కమిటీ**

**తొలి అక్షరం/సికింద్రాబాద్,సెప్టెంబర్ 13 :** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ జోన్ పరిధిలోని గణేష్ మండపాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణపై సెంట్రల్ పీస్ కమిటీ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించింది.నగరంలో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, మతసామరస్యంతో నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు అధికారులు, పీస్ కమిటీ ప్రతినిధులు ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. మండపాల వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ డీసీపీ ఎం.ఎస్. రక్షితా కృష్ణమూర్తి ఐపీఎస్, అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, ఓయూ ఏసీపీ జగన్ తో పాటు జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.అలాగే సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, మాజీ ఏజీపీఏ అబ్దుల్ కబీర్, ఉపాధ్యక్షులు ఫరీదుద్దీన్ యూనుస్, మాడపు చంద్రశేఖర్, డాక్టర్ యూసుఫ్ హమీది, కన్వీనర్ సయ్యద్ ఖలీద్ షా చిస్తీ,తదితరులు పాల్గొన్నారు.

# గార్లబడ్డు శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- **రూ.7,290 నగదు, 6 ద్విచక్ర వాహనాలు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం.. ఎనిమిది మందిపై కేసు**



**తొలి అక్షరం/ ఏన్కూర్ సెప్టెంబర్ 13:** కల్లూరు సబ్‌డివిజన్ పరిధిలోని ఏన్కూర్ పోలీస్‌స్టేషన్ పరిధి గార్లబడ్డు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.7,290 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు కల్లూరు సబ్‌డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వసుంధర యాదవ్, తెలిపారు. అక్రమ పేకాట, జూద కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# ఆర్టీసీ కాలనీలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**- పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల వినియోగం ఎంతో అవసరం**




తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 13: షాద్‌నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ టౌన్ ఆధ్వర్యంలో, ఎల్కుర్తి శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, సుధీర్, లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ టౌన్ అధ్యక్షులు ఎల్ఎన్ కమ్మదనం సుధాకర్, ఎంఎఫ్‌జే, కార్యదర్శి ఎల్ఎన్ ఎంవీఎస్ రంగయ్య, ఎంఎఫ్‌జే, కోశాధికారి ఎల్ఎన్ శాంతిలాల్ పటేల్, ఎల్కుర్తి శ్రీనివాస్, శరత్ చంద్రబాబు, బ్రహ్మచారి, రామకృష్ణారెడ్డి, సాయికృష్ణ, నారాయణ, నారాయణ దుగు శేఖర్, దుగ్గ శేఖర్, జి. రవీందర్‌రెడ్డి, ఎంఎఫ్‌జే, వెంకట్‌రామ్‌రెడ్డి, బాల బ్రహ్మచారి, మాధవచారి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కందివనంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు

- **కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా హీరు నాయక్**
- **పార్టీ బలోపేతమే లక్ష్యం: రాయికల్ శ్రీనివాస్**



తొలిఅక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్13: ఫరూక్‌నగర్ మండలం కందివనం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా జె. హీరు నాయక్‌ను ఎంపిక చేశారు. మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ కమిటీల ఎంపికలో ఎలాంటి బలవంతం లేదని, గ్రామంలోని సీనియర్ నాయకులు, యువకులు, మాజీ అధ్యక్షుల సూచనల మేరకే కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ప్రధాన ధ్యేయమని అన్నారు. అందరినీ కలుపుకుని విభేదాలకు తావులేకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నూతన అధ్యక్షుడు హీరు నాయక్‌కు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, గ్రాజూ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచులు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీడీ తండా బైపాస్‌లో 'మహి' రెస్టారెంట్ ప్రారంభం

- **భోజన ప్రియులకు కొత్త వేదిక.. 'మహి' రెస్టారెంట్**
- **నాణ్యతకు పెద్దపీట.. 'మహి' రెస్టారెంట్ అండ్ కేఫ్ ప్రారంభం**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్13: నందిగామ మండలంలోని సీడీ తండా సమీపంలోని బైపాస్ రహదారిపై భోజన ప్రియుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మహి రెస్టారెంట్ & కేఫ్ను ఆదివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి రంజిత్ సింగ్ ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కస్టమర్లకు సరసమైన ధరల్లో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. నాణ్యతకు ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, డోలి రవీందర్, రాజేందర్ గౌడ్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, రవి నాయక్, బండి కృష్ణ, కటిక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే కాళోజీకి నిజమైన నివాళి

**- ప్రజా హక్కుల కోసం ప్రశ్నించాలి.. పోరాడాలి: పినపాక ప్రభాకర్**




తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 13: షాద్‌నగర్: ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ, అన్యాయాలను ఎదిరించడమే ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఇచ్చే నిజమైన నివాళి అని రచయిత, కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపాక ప్రభాకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ రైల్వే స్టేషన్ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో సాహితీ కళాభారతి ఆధ్వర్యంలో కాళోజీ జయంతి సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పలువురు కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ తన స్వీయ రచన 'ప్రశ్నించు! పోరాడు!! సాధించు!!!' కవితను వినిపించారు. కాళోజీ ప్రజల ఆకలి, కష్టం, బాధలను అక్షరాల్లో ప్రతిబింబించారని తెలిపారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు, పాలమూరు ప్రాజెక్టులు, భూ సమీకరణలు, నిరుద్యోగ యువత సమస్యలపై ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రజా హక్కుల కోసం భయపడకుండా గొంతెత్తాలని పిలుపునిచ్చారు.



# బీసీ కులగణనకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

**బీసీ కులగణనను వ్యతిరేకించిన బీజేపీ వైఖరిని ఖండిస్తున్నాం**

**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బిసి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో బీసీ/ఓబీసీ కులగణన చేపట్టి,ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం చేస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కులగణనకు అనుకూలంగా తీర్మానం చేయడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వరంగల్ ఉమ్మడి జిల్లా జిల్లా బీసీ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,బీసీ కులగణన తీర్మానానికి మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. అదేవిధంగా అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా బీజేపీ సభ్యులు వాక్ అవుట్ చేయడం బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగించే



విషయమని వేణుగోపాల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా,సామాజిక- ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా లెక్కించడానికి బీసీ కులగణన అత్యంత అవసరం. జనగణనలో ప్రత్యేక బీసీ/ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటానికి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని అన్నారు.

# బైర్కాన్ పల్లి చెంతకు హైమాస్ట్ దీపాల కాంతులు

**బైర్కాన్ పల్లిలో హైమాస్ట్ లైట్లని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు పట్ల ప్రజల హర్షాతిరేకాలు**

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 13: కేశంపేట మండలం బైర్కాన్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మరియు వారి తనయుడు శివ యాదవ్ తమ గ్రామంలో మెరుగైన వెలుతురు కొరకు గ్రామ ప్రజల కోరిక మేరకు హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వినాయక చవితి లోపు పూర్తి చేయించేలా చూస్తానని మాట ఇవ్వడంతో,ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి కావడంతో గ్రామ సర్పంచ్ మరియు వారి తనయుడు బైకాని శివ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ ప్రజల సమక్షంలో ఎమ్మెల్సీ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి తనవంతు కృషి నిరంతరం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూప్రజా సమస్యల పట్ల ఇంతటి



ఉదారతతో స్పందించి,సొంత నిధులు కేటాయించి గ్రామానికి కొత్త కళ తెచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారి చొరవపై హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు ఉన్నత స్థాయికి వెళ్లాలని మా గ్రామస్థుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిత రఘునాథ్ యాదవ్ బైర్కాన్ పల్లి బైకని శమంతా యాదయ్య,కేశంపేట సర్పంచ్ బుజ్జం సంతోష శ్రీశైలం యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిల వెంకట్,మాజీ ,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు,ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజేందర్ సింగ్,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్



రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,క్రిష్ణ,జంగయ్య,జై సింగ్,రవి నాయక్,చెవులపలపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ సత్యనారాయణ, బోదునంపల్లి కాంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్,మాజీ ఎంపిటిసి కోటేశ్వర్, సీనియర్ నాయకులు,ఉపసర్పంచులు, సుదర్శన్ గుప్త,దన్ సింగ్,యారం రామ్ రెడ్డి,సహదేవ్,నాయకులు మల్లేష్, మురళి,జగన్ రెడ్డి,లక్ష్మణ్,క్రిష్ణ,పల్లటి క్రిష్ణయ్య, నాగరాజు,సాయిరాం,అబిశ్రీను,రవి,ప్రకాష్,మని గౌడ్, మల్లేష్,యాదగిరి,శేఖర్,,గ్రామ వార్డు సభ్యులు, బైర్కాన్ పల్లి వార్డు సభ్యులు,గ్రామస్తులు మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- ఈసీఐఎల్ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ సన్మాన సభలో టిపిటిఎల్ఎఫ్**

**- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

తొలి అక్షరం/జవహర్ నగర్,సెప్టెంబర్13:ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులందరికీ ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టిపిటిఎల్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఏ. విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈసీఐఎల్ పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ కుషాయిగూడలో మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ప్రైవేట్ టీచర్లు,లెక్చరర్లకు గౌరవ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కమిటీ




అధ్యక్షుడు కర్నే సురేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ కుమార్ మాట్లాడుతూ... అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులకు ఎస్ఐపిఎఫ్ వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ సొసైటీ వెల్ఫేర్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వమే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లను సంఘ



ప్రతినిధులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. విజయ్ కుమార్, ఘట్కేసర్ మండల అధ్యక్షుడు బి. గణేష్, మేడిపల్లి అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, కాప్రా మండల ఉపాధ్యక్షులు నాగరాజు, మురళి, ప్రవీణ్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సిపల్ భాగ్య, లక్ష్మీ టీచర్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా దాదాపు 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నైనాలలో వరద ముంపు.. హుటాహుటిన కదిలిన సర్పంచ్

**ఇంట్లోకి చేరిన వర్షపు నీరు.. తడిసిన నిత్యావసర సరుకులు, వస్తువులు**

**విషయం తెలియగానే బాధితురాలి ఇంటికి యాసం సంధ్య రమేష్.. ప్రభుత్వ సాయం అందేలా భరోసా**

తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 13: నెల్లికుదురు: వాన కురిసింది.. ఇల్లు మునిగింది.. ఆ కుటుంబం ఆవేదనలో పడింది. విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ యాసం సంధ్య రమేష్ హుటాహుటిన బాధితుల చెంతకు చేరుకున్నారు. మండలంలోని నైనాల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఆకుల ప్రమీల ఇంట్లోకి వరద నీరు చేరింది. దీంతో ఇంట్లోని నిత్యావసర సరుకులతో




పాటు పలు వస్తువులు తడిసి దెబ్బతిన్నాయి. బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని తెలుసుకునేందుకు సర్పంచ్ స్వయంగా ఇంటికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఇంట్లోకి చేరిన వరద నీటితో దెబ్బతిన్న సామగ్రిని పరిశీలించి.. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమీల కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. "కష్టం వచ్చినప్పుడు గ్రామ ప్రజల వెంట నిలవడమే మా బాధ్యత" అన్న రీతిలో బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. భారీ వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ యాసం సంధ్య రమేష్ హామీ ఇచ్చారు. గ్రామంలో వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ వెంట ఆమె భర్త, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ ఉన్నారు.

# కాశీని కాపాడే 56 మంది వినాయకులు- ఈ ఆలయాల వెనుక ఉన్న రహస్యం ఏంటో తెలుసా?

ఏ శుభకార్యం ప్రారంభించినా, ఎలాంటి పూజ చేసినా మొదటగా వినాయకుడిని పూజించడం మన సంప్రదాయం. గణపతిని స్మరిస్తే తలపెట్టిన కార్యంలో ఎలాంటి విఘ్నాలు ఎదురుకావు అనే విశ్వాసం భక్తులలో ప్రబలంగా ఉంది. అంతేకాదు వినాయకుడు జ్ఞాన ప్రదాత. బుద్ధికి, జ్ఞానానికి, విజ్ఞానానికి ప్రతీక. మహాభారతాన్ని వ్యాసుడు చెప్తుంటే, అత్యంత వేగంగా తన దంతం విరిచి మరీ మహాకావ్యంగా రాసిన ధీశాలి గణపతి. అలాంటి గణపతికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఆలయాలు కలవు. ముఖ్యంగా దక్షిణ భారతంలో గణపతిని విశేషంగా ఆరాధిస్తారు. గణపతి ప్రార్థిస్తే ఇష్టకామ్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.





### గణపతి మూల మంత్రం

జీవితంలో ఎన్నో సమస్యలు ఎదురైనప్పుడు, మనసారా "ఓం గం గణపతయే నమః" అని స్వామివారిని స్మరించుకుంటే మనలో ఒక నమ్మకం, ఒక ధైర్యం కలుగుతుంది. ఈ నేపథ్యంలో కర్ణాటకలోని అతి ప్రాచీనమైన ఓ గణపతి క్షేత్రం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఘంటే గణపతి దేవాలయం

కర్ణాటక రాష్ట్రంలో వెలసిన ప్రముఖ వినాయక దేవాలయాలలో ఘంటే గణపతి దేవాలయం కూడా ఒకటి. కర్ణాటకలోని గోకర్ణ నుంచి దండేలి వెళ్లే మార్గంలో, దట్టమైన అడవుల మధ్య వెలసి ఉన్న గంట గణపతి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోంది.

### అభీష్టసిద్ధి కలిగించే ఘంటే గణపతి

ప్రకృతి అందాల నడుమ కొలువైన ఈ గణపతిని దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేస్తుంటారు. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజిస్తారు. మంచి మనసుతో, నమ్మకంతో గణపతిని ప్రార్థిస్తే కోరుకున్న కోరికలు తప్పకుండా నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

### మనసులోని బాధలు వినే గణపతి

మన మనసులోని బాధను చెప్పుకోవడానికి సాటి మనిషి లేకపోయినా, గణపతికి చెప్పుకుంటే చాలు. అందుకే ఘంటే గణపతి ఆలయాన్ని సందర్శించి మన కష్టాన్ని చెప్పుకుంటే చాలు ఆ గణపతి కరుణతో అనుగ్రహిస్తాడని నమ్మకం. అంతేకాదు మన కన్నీటిని అర్థం చేసుకునే తండ్రిలా, మన కష్టాలను తొలగించే తల్లిలా, విఘ్నేశ్వరుడు మన వెంట ఉంటాడని భక్తుల విశ్వాసం.

### ఘంటే గణపతి ఆలయం ఎక్కడుంది?

కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా, ఎల్లపూర్ సమీపంలోని చందగులి గ్రామంలో శ్రీ ఘంటే గణపతి ఆలయం కొలువై ఉంది.

### పేరు వెనుక రహస్యం

కన్నడ భాషలో 'ఘంటే' అనగా గంట అని అర్థం. భక్తులు తమ మనసులో కోరుకున్న కోరికలు నెరవేరిన తర్వాత, స్వామి వారికి ఇక్కడ గంటలను కానుకగా సమర్పిస్తారు. జాగృత క్షేత్రం ఈ ఆలయంలో లక్షలాది గంటలు వేలాడదీసి ఉంటాయి. భక్తులు గంట మోగిస్తూ గణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఇది చాలా శక్తివంతమైన జాగృత క్షేత్రంగా భక్తులు భావిస్తారు.

### ఆలయ విశేషాలు

గర్భాలయంలో గణపతి మూర్తి రమ్యంగా దర్శనమిస్తుంది. ఆలయం గోడలపైన, పైకప్పు మీద చెక్కతో తయారైన కళాకృతులు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటాయి. దట్టమైన అడవులు, పచ్చని ప్రకృతి మధ్య ప్రశాంతమైన వాతావరణంలో వెలసి ఉన్న ఈ క్షేత్రాన్ని దర్శించడం మరపురాని ఆధ్యాత్మిక అనుభూతి. ప్రశాంతతకు మారుపేరైన ఈ క్షేత్రంలో భక్తులు కొంతసేపు ధ్యానం చేసుకుంటారు.

### పూజోత్సవాలు

గంట గణపతి ఆలయంలో ప్రతిరోజు జరిగే నిత్య పూజలతో పాటు ప్రతి బుధవారం, ఆదివారం స్వామివారికి అభిషేకం జరుగుతుంది. అలాగే ప్రతి మాసంలో బహుళ పక్షంలో వచ్చే సంకటహర చతుర్థి రోజు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు విశేషంగా జరుగుతాయి. ఇక గణేష్ నవరాత్రులు ఇక్కడ వైభవంగా జరుగుతాయి.

### గంటల సమర్పణ

ఈ ఆలయంలో గణపతిని దర్శించి మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని విశ్వాసం. అనుకున్న పనులు పూర్తయ్యాక భక్తులు గణపతికి గంట సమర్పించి తమ మొక్కును తీర్చుకుంటారు. ఇలా భక్తులు సమర్పించిన అనేక గంటలు ఆలయ ప్రాంగణంలో దర్శనమిస్తాయి. మనం కూడా మన జీవితంలో విఘ్నాలు తొలగించి, కోరిన కార్యాలు నెరవేర్చి, సుఖశాంతులు చేకూరాలని ఘంటే గణపతిని ప్రార్థిద్దాం.

### ఓం గం గణపతయే నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వాహనదారులకు మారుతి సుజుకి బిగ్ షాక్: మళ్లీ పెరగనున్న కార్ల ధరలు- వివరాలు ఇవే!





దేశీయ కార్ల తయారీ రంగంలో తిరుగులేని ఆధిపత్యంతో కొనసాగుతున్న మారుతి సుజుకి ఇండియా (మీఠీశ్‌ఱ ాబఓబనెఱ ×అనఱఖు) వాహనదారులకు మరోసారి గట్టి షాక్ ఇచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కారణంగా తన కొన్ని మోడళ్ల ధరలను పెంచుతున్నట్లు సంస్థ సోమవారం అధికారి కంగా ప్రకటించింది. ఈ తాజా నిర్ణయం ప్రకా రం ఎంపిక చేసిన కార్ల మోడళ్లపై గరిష్ఠంగా రూ. 20,000 వరకు పెంపు ఉంటుంది. ఈ సవరించిన ధరలు ఈ నెల (సెప్టెంబర్ 2026) నుంచే అమలులోకి రానున్నట్లు మారుతి సుజుకి స్పష్టం చేసింది.గడిచిన మే నెల నుంచి కంపెనీ ధరలను పెంచడం ఇది మూడోసారి కావడం గమనార్హం. దీనికి ముందు ప్రకటించిన రెండు ధరల పెంపుదలలు కంపెనీ పోర్ట్‌ఫోలియోలోని దాదాపు అన్ని మోడళ్లకు వర్తించగా, ఈసారి మాత్రం కేవలం ఎంపిక చేసిన మోడళ్లపైనే భారాన్ని మోపారు. ఈ మేరకు మారుతి సుజుకి ఇండియా ఒక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పూర్తి వివరాలను వెల్లడించింది."కార్ల తయారీకి అవసరమయ్యే ముడిసరుకుల వ్యయాలు (ఇన్‌పుట్ కాస్ట్స్) నిభారాన్ని మోపారు. ఈ మేరకు మారుతి సుజుకి రంతరాయంగా, విపరీతంగా పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ. 20,000 వరకు పెంచాలని నిర్ణయించాము. ఈ నూతన ధరలు సెప్టెంబర్ 2026 నుంచి తక్షణమే అమల్లోకి వస్తాయి" అని మారుతి సుజుకి తన నివేదికలో పేర్కొంది.
గత కొన్ని నెలలుగా పెరుగుతున్న వ్యయాల ప్రభావాన్ని వినియోగదారులపై పడకుండా చూసేందుకు కంపెనీ అంతర్గతంగా అనేక రకాల వ్యయ నియంత్రణ చర్యలను చేపట్టినట్లు తెలిపింది. అయినప్పటికీ, మార్కెట్లో ద్రవ్యోల్బణ భారం రికార్డు స్థాయికి చేరడం, ప్రతికూల వ్యయ వాతావరణం సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుండటంతో కంపెనీకి వేరే ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని వివరించింది. ముడిసరుకుల ధరల భారాన్ని పూర్తిగా భరించడం సంస్థకు సాధ్యం కాకపోవడం వల్లే, అందులో కొంత భాగాన్ని మార్కెట్‌కు అంటే వినియోగదారులకు బదిలీ చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని కంపెనీ యాజమాన్యం వివరించింది. అయితే, ఈ భారం కస్టమర్లపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చూసేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నామని మారుతి సుజుకి అదనంగా జోడించింది. ఆటోమొబైల్ రంగంలో స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్ వంటి కీలక ముడిపదార్థాల ధరలు పెరగడం వల్ల కార్ల తయారీ వ్యయం గణనీయంగా పెరిగింది. పండుగల సీజన్ తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి కొనుగోలుదారులపై అదనపు ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. అయినప్పటికీ కంపెనీ తన మార్కెట్ వాటాను కాపాడుకుంటూనే, నాణ్యమైన ు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది.

# 'ముడతలు, నల్లటి వలయాల'తో ఇబ్బంది పడుతున్నారా? - ఈ నేచురల్ టిప్స్ ట్రై చేయండి!



: ఈ రోజుల్లో ఒత్తిడి, కాలుష్యం కారణంగా చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే, ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ వాడడమే కాకుండా, మన దైనందిన జీవితంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా చర్మాన్ని సహజంగా మెరిపించుకోవచ్చు. రోజ్? వాటర్, తేనె, బాదం నూనె చర్మ సంరక్షణకు తోడ్పడతాయి. రోజ్? వాటర్ చర్మానికి తాజాదనాన్ని, ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే, తేనె, బాదం నూనె చర్మంలోని తేమను నిలిపి ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చర్మ సంరక్షణలో ఎలా సహాయపడతాయి : తేనె సహజమైన హ్యూమెక్టెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలో తేమను నిలిపి ఉంచడానికి, చర్మం మరింత మృదువుగా కనిపించడానికి సహా యపడుతు ంది. బాదం నూనె ఎమోలియంట్‌గా పనిచేస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. అలాగే రోజ్ వాటర్ చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఈ ప్రయోజనాలు చర్మం మొత్తం రూపాన్ని తాత్కాలికంగా మెరుగుపం ˇచవచ్చు.ఎలా ఉపయోగించాలి : రోజ్?వాటర్, బాదం, తేనె పదార్థాలను కొద్ది పరిమాణంలో తీసుకుని బాగా మిక్స్ చేసి, శుభ్రమైన చర్మంపై పల్చటి పొరలా అప్లై చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసేటప్పుడు కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత, చల్లటి నీటితో మెల్లగా కడిగేసుకోవాలి. ముఖ్యంగా, దీనిని అప్లై చేసేటప్పుడు లేదా తొలగించేట ప్పుడు కళ్ల కింద ఉండే సున్నితమైన చర్మాన్ని ఎప్పుడూ గట్టిగా రుద్దకూడదు.బరువు తగ్గినప్పుడు శరీరంలోని కొవ్వు ఏమవ ుతుంది? – తెలిస్తే ఆశ్చర్యపోతారు!ఎల్లప్పుడూ ప్యాచ్ టెస్ట్ చేసుకోండి : ఈ మిశ్రమాన్ని ముఖంపై ఉపయోగించే ముందు, చేతి లోపలి భాగంలో లేదా చెవి వెనుక భాగంలో ప్యాచ్? టెస్ట్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. దురద, మంట, ఎరుపు లేదా వాపు వంటి సమస్యలు ఏవైనా వస్తున్నాయేమో కాసేపు గమనించాలం టున్నారు. ఒకవేళ చర్మంపై ఎలాంటి మంట లేదా అసౌకర్యం కలిగినా, ముఖ్యంగా సెన్సిటివ్ చర్మం ఉన్నా లేదా అలర్జీలు వచ్చే అవకాశం ఉన్నా వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.నల్లటి వలయాలు, ముడతలను తొలగిస్తుందా? : కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలను బాదం, తేనె, రోజ్? వాటర్? మిశ్రమం శాశ్వతంగా నయం చేయగలదని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఈ మిశ్రమం చర్మానికి కేవలం తాత్కాలికంగా తేమను మాత్రమే అందిస్తుందంటున్నారు నిపుణులు. నల్లటి వలయాల వెనుక జన్యుపరమైన లోపాలు, అలర్జీలు, వయసు పైబడటం, నిద్రలేమి వంటి అనేక అంతర్గత కారణాలు ఉంటాయి. కాబట్టి, కేవలం పైపూతలతోనే ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కాదంటున్నారు నిపుణులు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ప్రశాంతంగా నిద్రపోవడం, శరీరానికి తగినంత నీరు, సమతుల్య ఆహారం, ప్రతిరోజూ సన్ ?స్క్రీన్ రాసుకోవడం లాంటివి చేయా లంటున్నారు నిపుణులు. చర్మాన్ని ఎక్కువగా తాకడం లేదా గట్టిగా రుద్దడం లాంటివి చేయవద్దని చెబుతున్నారు.

# వినాయక చవితి 2026- గణపతి ప్రతిష్ఠాపనకు సుముహూర్తాలు ఇవే!



దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఒక్కటిగా సమైక్యంగా జరుపుకునే పండుగ వినాయక చవితి! ఈ ఏడాది వినాయక చవితి తేదీలో గందరగోళం? తిథి ద్వయం వల్ల పండుగ ఏ రోజు జరుపుకోవాలని విషయంపై స్పష్టత ఇస్తున్న పండితులు!
తిథి విషయంలో గందరగోళం!
తెలుగు పంచాంగం ప్రకారం పర్వదినాల మాసం భాద్రపద మాసంలో శుద్ధ చవితి రోజున వినాయక చవితి జరుపుకోవడం సంప్రదాయం. అయితే ఈ సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రెండు రోజుల్లో ఏర్పడనుండడంతో వినాయక చవితి జరుపుకునే విషయంలో కొంత గందరగోళం నెలకొంది. ఇదే అంశంపై పండితులు ఏమంటున్నారు? అసలు వినాయక చవితి ఎప్పుడు జరుపుకోవాలి? అనే విషయం గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### వినాయక చవితి ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 14, సోమవారం ఉదయం 7:10 నిమిషాల వరకు భాద్రపద శుద్ధ తదియ తిథి నెలకొని ఉంది. 7:11 నిమిషాల నుంచి భాద్రపద శుద్ధ చవితి తిథి ప్రవేశిస్తోంది. అయితే పండుగ జరుపుకోవాలంటే సూర్యోదయంతో తిథి ఉండాలి అనే నియమాన్ని అనుసరిస్తే వినాయక చవితి పండుగను సెప్టెంబర్ 14, సోమవారం కాకుండా సెప్టెంబర్ 15, మంగళవారం జరుపుకోవాలి. ఈ విధంగా పండుగ తిథి 14, 15 తేదీల్లో, రెండు రోజుల్లోనూ వ్యాపించి ఉండటంతో భక్తుల్లో సందిగ్ధత ఏర్పడింది.
పండితులు ఏమంటున్నారు?
శాస్త్ర నియమాల ప్రకారం వినాయక చవితి నిర్ణయానికి సంబంధించి పండితులు ముఖ్యమైన విషయాలను కూలంకుషంగా పరిశీలించిన పిదప తమ నిర్ణయాన్ని ఈ విధంగా వివరించారు.
మధ్యాహ్న వ్యాప్తి ముఖ్యం
వినాయకుడు భాద్రపద చతుర్థి నాడు మధ్యాహ్న సమయంలో జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. కాబట్టి చవితి తిథి ఏ రోజు మధ్యాహ్నం వేళలో ఉంటుందో, ఆ రోజే పండుగను జరుపుకోవాలని పురాణాలు చెబుతున్నాయి.

### సెప్టెంబర్ 14 నే పండుగ

సెప్టెంబర్ 14, సోమవారం మధ్యాహ్నం అంతా చవితి తిథి పూర్తిగా అందుబాటులో ఉంది. కానీ సెప్టెంబర్ 15 మంగళవారం ఉదయం 7:44 గంటలకే తిథి ముగిసిపోతుంది. కాబట్టి సెప్టెంబర్ 14నే పండుగను, విగ్రహ ప్రతిష్ఠాపనను నిర్వహించాలని పండితులు నిర్ణయించారు.

### గణపతి ప్రతిష్ఠాపనకు సుముహూర్తాలు ఇవే!

వినాయక చవితి రోజున అంటే సెప్టెంబర్ 14 సోమవారం నాడు గణేష్ చతుర్థి పూజ ప్రారంభించేందుకు, విగ్రహ ప్రతిష్ఠాపనకు వివరించిన శుభ సమయాలు ఇలా ఉన్నాయి.
**అభిజిత్ ముహూర్తం :** సోమవారం మధ్యాహ్నం 12:09 గంటల నుంచి మధ్యాహ్నం 12:58 గంటల వరకు శుభప్రదం
వినాయకుడి ఆరాధనకు శుభ సమయం: ఉదయం 11:05 గంటల నుంచి మధ్యాహ్నం 1:35 గంటల వరకు వినాయకుని పూజించడానికి ఆరాధించడానికి అత్యంత శుభకరమైన సమయమని పండితులు చెబుతున్నారు.
ఈ సమయంలో వినాయకుడి భక్తులు బొజ్జ గణపయ్యను ఆరాధించడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు వివరిస్తున్నారు.

### అరుదైన యోగాలు:

జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ఈసారి గణేష్ చతుర్థి రోజున అనేక శుభ యోగాలు ఏర్పడనున్నాయి. ఈ పవిత్రమైన రోజున బ్రహ్మ యోగం, ఇంద్ర యోగాలు ఏర్పడనున్నాయి. దీంతో పాటు చిత్రా నక్షత్రం మధ్యాహ్నం 1:55 గంటల వరకు ఉంటుంది. ఆ తర్వాత స్వాతి నక్షత్రం ప్రారంభమవుతుంది. ఈ రోజంతా బ్రహ్మ యోగం, ఇంద్ర యోగాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇంద్ర యోగం ప్రభావం మరుసటి రోజు అంటే అంటే సెప్టెంబర్ 15వ తేదీ మధ్యాహ్నం 12:19 గంటల వరకు ఉంటుంది. ఈ యోగాల వలన ఈసారి వినాయక చవితి అందరికీ శుభ ఫలితాలను ఇస్తుందని పండితులు చెబుతున్నారు.

### మినహాయింపు

ఏదైనా అనివార్య కారణాల వల్ల లేదా స్థానిక ఆచారాల రీత్యా సోమవారం పూజ చేసుకోలేని వారు, సెప్టెంబర్ 15, మంగళవారం ఉదయం 7:44 గంటలలోపు చవితి తిథి ముగిసేలోగా పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకోవచ్చని పండితులు సూచిస్తున్నారు. కాబట్టి, వినాయక చవితి పండుగ ఎప్పుడు జరుపుకోవాలనే విషయంలో ఎలాంటి సందేహాలు పెట్టుకోకుండా సెప్టెంబర్ 14, సోమవారం నాడే పండుగ జరుపుకోవాలి. ఈ విధంగా బొజ్జ గణపయ్య పూజకు భక్తులు తగిన ఏర్పాట్లు చేసుకోవచ్చు.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## హౌస్‌మేట్స్ ఎంగిలి చేసిన గ్లాసులు కడిగిన నాగార్జున.. రోహిత్‌కు ఇచ్చిపడేశారుగా



బిగ్ బాస్ సీజన్ 10 ఆసక్తికరంగా సాగుతుంది. హౌస్ మేట్స్ మధ్య విభేదాలు తొలి రోజు నుంచే మొదలయ్యాయి. హౌస్ లో రెండు టీమ్స్ డివైడ్ చేశారు బిగ్ బాస్. అలాగే హౌస్ లో ఇప్పటికే ముగ్గురు హౌస్ మేట్స్ గా కన్ఫర్మ్ అయ్యారు. రోహిత్, వంశీ, రామ్ ప్రసాద్. ఇక శనివారం , ఆదివారం హోస్ట్ నాగార్జున వచ్చి హౌస్ మేట్స్ కు క్లాస్ తీసుకుంటారన్న విషయం తెలిసిందే. మొదటి శనివారం అంటే నేడు నాగ్ బిగ్ బాస్ స్టేజ్ మీదకు వచ్చారు. ఇందుకు సంబందించిన పప్రోమోను విడుదల చేశారు. అయితే ఈ ప్రోమోలో నాగ్ రోహిత్ కు గట్టిగానే ఇచ్చిపడేశారు. ముందుగా హౌస్ లో హౌస్ మేట్స్ అయినా ముగ్గురిని గార్డెన్ ఏరియాకు పిలిచారు. ముగ్గురికి కంగ్రాట్స్ చెప్పి ముగ్గురికి మిల్క్ షేక్స్ ఇచ్చారు. ఫాస్ట్ గా తాగేసేయమని చెప్పారు నాగ్. ముగ్గురు ఆ మిల్క్ షేక్స్ తాగిన తర్వాత ఆ గ్లాసులను స్టేజ్ పైకి తీసుకొచ్చారు.ఆ గ్లాసులను స్వయంగా నాగార్జున కడిగారు. స్టేజ్ పై నాగ్ హౌస్ మేట్స్ తాగిన ఎంగిలి గ్లాసులు కడటంతో అక్కడ ఉన్నవారు షాక్ అయ్యారు. నాగ్ చేసిన పనికి కంటెస్టెంట్స్ చప్పట్లు కొట్టారు. ఏ పని తక్కువ కాదు.. ఏ పని చిన్నది కాదు. ఎంగిలి గ్లాసులు , ప్లేట్స్ కడిగాను అని చెప్పడం కరెక్ట్ కాదు అని రోహిత్ కు క్లాస్ తీసుకున్నారు నాగార్జున. అలాంటి ఉద్దేశం ఉంటే హౌస్ లో ఉండొద్దు అని అన్నారు నాగార్జున. మీ ఎంగిలి ప్లేట్స్ నేను కడగాలి అనే ఆలోచనలు కరెక్ట్ కాదు అన్నారు నాగ్.అలాగే ఝాన్సీని లేపి నువ్వు ఏం విన్నావ్ అని అడగ్గా.. మీరు ఎంగిలి చేసినవి నేను ఎందుకు కడగాలి అని అన్నాడు అని చెప్పింది. ఆతర్వాత శాలినిని స్టోర్ రూమ్ కు పంపించి ఎంగిలి కాప్స్ తెప్పించారు నాగ్.. అయితే ఎంగిలి అంటే నేను ఏమన్నన్నంటే అంటూ రోహిత్ ఏదో చెప్పబోతుంటే.. వర్డ్స్ గురించి కాదు.. అయినా నీ డ్యూటీ ఏంటి రోహిత్ .? అని నాగ్ ప్రశ్నించారు. ఈ సీజన్ లో రియాక్షన్ తో పాటు వెంటనే శిక్ష కూడా ఉంటుందని అన్నారు నాగ్. ఆతర్వాత త్రిగుణ్ ను లేపి పిల్ల బచ్చా, డొల్ల రాజా, స్టెరాయిడ్ డొల్ల అని నాగ్ అనగానే. తప్పు నాదే క్షమాపణ అడుగుతా సార్ అని త్రిగుణ్ అన్నాడు . గార్డెన్ ఏరియాలో ఓ టైర్ పెట్టి దాన్ని పైకి ఎత్తి పట్టుకొని నేను చెప్పే వరకు తిరుగుతూ ఉండు అని చెప్పారు నాగ్ ఈ ప్రోమో చూస్తుంటే ఈ రోజు హౌస్ లో ఉన్న వారికి నాగ్ గట్టిగానే ఇచ్చిపడేశారని అర్థమవుతుంది.

## నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేస్తారనుకోలేదు.. ఇరగదీశాడు : రామ్ లక్ష్మణ్ మాస్టర్స్





న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నాని గారి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ గారు చాలా కొత్తగా డిజైన్ చేశారు. రెండు జడలు వేసుకున్న హీరోను ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడలేదు. మాకు కూడా అది చాలా కొత్తగా అనిపించింది. నాని గారు ప్రేక్షకులకు కొత్తదనం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. నాని గారు ఈ స్థాయిలో యాక్షన్ చేయడం ఇదే మొదటిసారి. ఇందులో యాక్షన్ సీన్స్ చాలా హెవీగా ఉంటాయి. 'దసరా' కంటే మూడు రెట్లు ఎక్కువ యాక్షన్ ఉంటుంది.

జడలతో యాక్షన్ సీక్వెన్స్ చేయడం మామూలు విషయం కాదు. యాక్షన్ చేస్తున్నప్పుడు ఆ జడలు రూప్‌లకు, ముఖానికి తగులుతుంటాయి. అలాంటి యాక్షన్ సీక్వెన్స్ చేయడం మాకు కూడా కొత్త అనుభవమే. మా అసిస్టెంట్‌కు కూడా అలాంటి జడలు వేయించి అందులో ఉండే కష్టం తెలుసుకుని మరీ యాక్షన్‌ను కంపోజ్ చేశాం. నాని గారి కెరీర్‌లోనే ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు. ప్రతి విషయంలో తన 100 శాతం కష్టపడ్డాడు. ఎన్ని టేక్స్ అయినా చేయాలని మనసులో ఫిక్స్ అయ్యాడు. నిజంగా నాని ఇంత కష్టపడతాడని మేం ఊహించుకోలేదు. అంత గొప్పగా ఈ సినిమా కోసం కష్టపడ్డాడు అన్నారు.నాని బేర్ బాడీతో చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. అవి స్క్రీన్‌పై చేయడం అంత ఈజీ కాదు. బాడీ బిల్డింగ్ చేయాలి. డైటింగ్‌లో ఉండాలి. ఇందులోనూ దర్శకుడు శ్రీకాంత్ తనకు అనుకున్నది వచ్చేంతవరకు రాజీపడరు. శ్రీకాంత్ తీసుకున్న విజన్‌కు నాని 100 శాతం న్యాయం చేశారు. అందులో మేం భాగమవడం అదృష్టంగా భావిస్తున్నాం. మా యాక్షన్ బ్లాక్స్ పూర్తి చేయడానికి దాదాపు పది రోజులు పట్టింది. ఇందులో కొత్త మనుషులు, కొత్త బాడీ లాంగ్వేజ్.. అంతా కొత్తగానే ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఎంచుకున్న కథ సహజంగానే యాక్షన్‌ను డిమాండ్ చేస్తుంది.

## దర్శకుడిగా మారిన రామ్.. హీరోయిన్‌గా పాప్యులర్ నటి!



రామ్ పోతినేని హీరోయిన్‌గా సంయుక్త
తొలిసారి దర్శకత్వం కూడా వహిస్తున్న హీరో రామ్
సంయుక్త పుట్టినరోజున చిత్రబృందం అధికారిక ప్రకటన
సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న సినిమా
రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో నిర్మాణం

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఆ=ుాూ23'. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.నియో-నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో సైకలాజికల్ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు కనిపించని సరికొత్త అవతార్‌లో రామ్ ఈ సినిమాలో అలెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమెరించనున్నారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి.




## ఆదర్శ కుటుంబం టీజర్ వచ్చేసింది.

వెంకీ మరోసారి అదరగొట్టనున్నారుగావిక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఇటీవలే వరుస సినిమాలతో వెంకీ దూసుకుపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఆయన.. ఆతర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో గెస్ట్ రోల్ చేసి మెప్పించారు. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఇప్పుడు ఆదర్శ కుటుంబం ౼ాఖ 47 చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్..ఒకొక్క గ్లింప్స్ ను విడుదల చేస్తూ సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేశారు మేకర్స్. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ ను విడుదల చేశారు. ఈ టీజర్ ఆసక్తికరంగా కట్ చేశారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకీ తన కామెడీతో మరోసారి ఆకట్టుకోనున్నారని టీజర్ చూస్తే అర్థమవుతుంది. అలాగే ఈ టీజర్ లో వెంకీ కుటుంబం కోసం కష్టపడటం, భార్య అప్పులు చేయడం, ఆతర్వాత వెంకీకి లాటరీ తగలడం, కట్ చేస్తే లైఫ్ చేంజ్ అయిపోవడం చూపించారు. అంతలోనే తన ఫ్యామిలీకి ప్రమాదం రావడంతో హీరో యాక్షన్ మోడ్ లోకి దిగడం చూపించారు. టీజర్ చూస్తుంటే కథ సింపుల్ గా సాగిపోతుందని కానీ సినిమాలో ఉండే ఫన్ ఆకట్టుకుంటుందని టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమాపై మొదటి నుంచి మంచి క్యూరియాసిటి నెలకొంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఆదర్శకుటుంబం సినిమా టీజర్ పై మీరూ ఓ లుక్కేయండి.

## లైంగికంగా వేధించాడని యువతి ఫిర్యాదు.. డాన్స్ మాస్టర్ రాజు అరెస్ట్ !





ప్రముఖ డ్యాన్స్ మాస్టర్, డి-10 డ్యాన్స్ షో విజేత రాజు లైంగిక వేధింపుల కేసులో అరెస్టు అయ్యాడు. ఓ యువతి చేసిన ఫిర్యాదు ఆధారంగా మియాపూర్ పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అవకాశాలు ఇప్పిస్తానంటూ తనను లైంగికంగా వేధించాడని, ఆ తర్వాత మోసం చేశాడని ఆ యువతి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణల తీవ్రత దృష్ట్యా డ్యాన్స్ మాస్టర్ రాజును అరెస్టు చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన టాలీవుడ్, డ్యాన్స్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ డ్యాన్స్ మాస్టర్‌పై ఇలాంటి ఆరోపణలు రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పోలీసులు ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## నా సినిమాలను నేను చూడలేను



ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగాసెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రో ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.